

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 17 జూలై 2024 పేజీలు : 04


# వైద్య పరీక్షల అనంతరం కర్నూల్ ఏసీబీ కోర్టుకు తహశీల్దార్



తహశీల్దార్ మహమ్మద్ రఫీను వైద్య పరీక్షల నిమిత్తం తరలిస్తున్న ఏసీబీ అధికారుల బృందం

-తహశీల్దార్ కార్యాలయంతో పాటు నంద్యాలలో తహశీల్దార్ ఇంట్లోనూ సోదాలు

**ఉరవకొండ, జూలై 16 ప్రభాతవార్త**

మ్యుటేషన్ కోసం 65వేల రూపాయలు లంచం తీసుకొంటూ పట్టుబడిన వజ్రకరూరు తహశీల్దార్ మహమ్మద్ రఫీను ఏసీబీ అధికారులు మంగళవారం కర్నూల్ ఏసీబీ కోర్టుకు తరలించారు. సోమవారం సాయంత్రం తహశీల్దార్ కార్యాలయంపై దాడులు నిర్వహించి తహశీల్దార్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ డీఎస్పీ జెస్సీ ప్రశాంతి నేతృత్వంలోని బృందం రాత్రంగా కార్యాలయంలో ఉండి ఉదయాన్నే మరోమారు తనిఖీలు నిర్వహించారు. మార్టిగేజ్, రిజిస్ట్రేషన్ చేసిన రైతు ఆదినారాయణరెడ్డిను పిలిపించి సమగ్ర వివరాలు సేకరించినట్లు సమాచారం. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో మ్యుటేషన్‌కు వచ్చిన దరఖాస్తులు, ఇతరత్రా రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం తహశీల్దార్‌ను వైద్య పరీక్షల నిమిత్తం గుంతకల్లు ఏరియా ఆసుపత్రికి తరలించి తిరిగి తహశీల్దార్ కార్యాలయం చేరుకొని మధ్యాన్నం ఏసీబీ కోర్టులో హాజరుపర్చడానికి కర్నూల్‌కు తరలించారు. కాగా లంచం తీసుకొంటూ ఏసీబీకు పట్టుబడిన తహశీల్దార్ మహమ్మద్ రఫీకు చెందిన నంద్యాలలోగల నివాసగృహంలోనూ ఏబీసీ అధికారులు తనిఖీ చేసినట్లు సమాచారం.

# అందరూ సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి తోడ్పడుదాం

- తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుదాం - సర్వసభ్య సమావేశంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

**పుట్లూరు, జూలై 16 ప్రభాతవార్త**

అందరూ సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి తోడ్పడి శాశ్వత తాగునీటి సమస్యకు పరిష్కారం చూపే విధంగా అందరూ కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేద్దామని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి రాఘవరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత గడిచిన ఐదేళ్లలో అభివృద్ధికి ఆమడ దూరంలో మండలాలు వున్నాయని భూగర్భజలాలు అడుగంటి పోవడంతో తాగునీటిని సైతం దూర ప్రాంతాల నుండి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయడం జరుగుతోందన్నారు. దీంతో ప్రభుత్వ వ్యయం ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. గండికోట ప్రాజెక్ట్ నుండి మండలంలోని పలు గ్రామాలకు పైపులైన్ కనెక్షన్ ఇవ్వడం జరిగిందని తద్వారా అన్ని గ్రామాలకు పైపులైన్ కనెక్షన్ ఇచ్చి శాశ్వత పరిష్కారం చూపే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. గతంలో మంజూరైన పనులు కూడా నిధులు లేమితో ప్రారంభించలేదని వాటన్నింటిని ప్రస్తుతం ఆ పనులు ప్రారంభించేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం చాలా దుర్భరంగా మారిందని ఈ వారంలో ప్రత్యేక శానిటేషన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల నుండి ఏఏ పథకాలు అమలవుతున్నాయని ఆరా తీశారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి శింగనమల నియోజకవర్గాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసి చూపెడదామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తహశీల్దార్ మల్లికార్జునస్వామి, ఎంపిడిఒ దస్తగిరి, జెడ్‌పిటిసి పిదప సువర్ణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రామలింగారెడ్డి, ఎంఇఒ శ్రీదేవి, ట్రాన్స్‌కో ఎఇ విజయుడు, వ్యవసాయాధికారి కాత్యాయిని, ఉద్యానశాఖ అధికారిని శైలజ, తదితర అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

# నాటిన మొక్కలను వృక్షాలుగా మార్చేందుకు శ్రమించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మొక్క నాటుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, జూలై 16 ప్రభాతవార్త**

హరిత అనంత కార్యక్రమం కింద నాటిన మొక్కలను మహావృక్షాలుగా మార్చాలని, ఇందుకోసం నిరంతరంశ్రమించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం నార్పల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో హరిత అనంత ప్లాంటేషన్ కార్యక్రమం కింద జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హరిత అనంత కార్యక్రమం కింద జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా మొక్కల పెంపకం చేపడుతున్నట్లు తెలిపారు. నాటిన మొక్కలను నిత్యం సంరక్షించాలని, దత్తత తీసుకున్న వారు ప్రతి నిత్యం నీరు పోసి మొక్కలు పెరిగి పెద్దవయ్యేవరకు కాపాడుకోవాలన్నారు. అనంతరం మొక్కలను సంరక్షిస్తామని అందరి చేత ప్రమాణం చేయించారు. అనంతరం నార్పల మండలం కేశేపల్లి గ్రామం వద్ద రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, ఏపిడి అనురాధ, ఏపిఒ రమేష్, ఎంపిడిఒ రాముడు, కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.డేవిడ్, వైస్‌ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాకు ఎస్పి మాధవరెడ్డి సేవలు మరువలేనివి



ఎస్పిని సన్మానిస్తున్న మాజీ మంత్రి పల్లె

**పుట్టపర్తి రూరల్ జులై 16 ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లాకు రెండవ ఎస్పిగా విచ్చేసిన అనతి కాలంలోనే పోలీస్ సిబ్బందిపై ఎంతో మంచి అభిప్రాయం వచ్చే విధంగా వ్యవహరించిన ఆయన తీరు చేసిన సేవలు మరువలేనివని మాజీ మంత్రి పల్లె రఘునాధ్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఎస్పి ఇటీవల బదిలీపై వెళుతున్న తరుణంలో ఆయనను మాజీ మంత్రి పల్లె రఘునాధ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి జిల్లాకు మీరు చేసిన సేవలు మరువలేనివని పార్టీలకు అతీతరంగా ఎలాంటి సమస్య ఎదురైనా ఎంతో సులువుగా పరిష్కరం చూపే విధంగా చర్యలు తీసుకొని జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సైతం వృత్తిపరంగా ఎంతో ప్రోత్సహించి వారి మన్నలను సైతం పొందిన మంచి వ్యక్తి మాధవరెడ్డి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా రఘునాధ్‌రెడ్డితో పాటు తెలుగుదేశం నాయకులు శ్రీరామ్‌రెడ్డి, పుల్లప్ప తదితరులు ఉన్నారు.

# ప్రశాంతి నిలయంలో ఆషాఢ ఏకాదశి వేడుకలు ప్రారంభం



సంగీత కార్యక్రమం నిర్వహిస్తున్న హర్షవర్ధన్ వేవ్‌రి బృందం



గాయకులను సత్కరిస్తున్న ట్రస్ట్ వర్గాలు

**పుట్టపర్తి రూరల్ జులై 16 ప్రభాతవార్త**

నేటి పవిత్ర ఆషాఢ ఏకాదశిని పురస్కరించుకొని ప్రశాంతినిలయంలో వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. గత 30 సంవత్సరాల నుండి అనవాయితీగా మహారాష్ట్ర నుండి పుట్టపర్తికి వేలాది మంది భక్తులు విచ్చేయగా ప్రశాంతినిలయం జనసంద్రంగా అగుపించింది. మహారాష్ట్ర భక్తులు సాయి కుల్వంత్ సభామండపంలో వారి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ప్రసిద్ధ గాయకులు హర్షవర్ధన్ వేవ్‌రి బృందం పాడురంగని ఆలపించి సంగీత విభావరీ కార్యక్రమాన్ని పంధరిచి వారి లను పేరుతో నిర్వహించారు. అంతకు మునుపు మహారాష్ట్ర తూర్పు మరియు గోవా రాష్ట్ర అధ్యక్షులు మనీష్ సమర్ట్ మరియు మహేష్ పావస్కర్‌లు వారి పవిత్ర ఆషాఢ ఏకాదశి సంప్రదాయాన్ని తెలిపే విధంగా వివరించారు. అనంతరం గాయలకులను ట్రస్ట్ వర్గాలు బాబా చిత్రపటాన్ని అందించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది మహారాష్ట్ర భక్తులు, సాయి విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

# ఏసీబీ దాడులతో అవినీతి అధికారుల గుండెల్లో గుబులు..!

-పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జలగల్లా ప్రజలను పీడిస్తున్న కొందరు అధికారులు
-సాంకేతికతను వినియోగించుకొని నేరుగా ఖాతాల్లోకి లంచం డబ్బుల మళ్లింపులు
-పిర్యాదు చేయడంపై సరైన అవగాహన లేక ఇబ్బందులు పడుతున్న సామాన్యులు
-అవినీతిపై ఏబీసీ అధికారులు సుమోటాగా స్పందించి దాడులు చేయాలంటున్న ప్రజలు

**ఉరవకొండ, జూలై 16 ప్రభాతవార్త**

అవినీతి నిరోధకశాఖ అధికారులు దాడిచేసి (ఏసీబీ) వజ్రకరూరు మండల తహశీల్దార్ మహమ్మద్ రఫీను రెడ్ హ్యాండెండ్‌గా పట్టుకోవడంతో ఉరవకొండ ప్రాంతంలోని అవినీతి అధికారుల గుండెల్లో గుబులు మొదలైంది. ప్రతి పనికీ ప్రజలను జలగల్లా పట్టి పీడిస్తున్న కొందరు అధికారులకు ఏసీబీ భయం పట్టుకుంది. తమపైన ఎవరైనా పిర్యాదు చేస్తారేమోనని, ఇదివరకే చేశారమోనని లోలోన మదనపడుతున్నట్లు తెలుస్తోంది. అయితే కొందరు అవినీతి అధికారులు మాత్రం ఏసీబీ అధికారులు తమను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడానికి వీలు లేనివిధంగా జాగ్రత్తలను ముమ్మరం చేసినట్లు సమాచారం.

సాంకేతిక కొత్త పుంతలు తొక్కుతున్న తరుణంలో అధికారులు దాన్ని ఆసరాగా చేసుకొని తమ చేతికి అవినీతి మరకలు అంటకుండా జాగ్రత్తగా లక్షలాది రూపాయలను అక్రమంగా సంపాదించుకొంటున్నట్లు తెలుస్తోంది. పని చేయడం కోసం లంచాన్ని కార్యాలయంలోని కిందస్థాయి సిబ్బందితో డిమాండ్ చేయించి వారి ద్వారానే మొత్తం లావాదేవీలు జరిపి చేతులు దులుపుకొంటున్నట్లు తెలుస్తోంది. ఎప్పుడైనా ఏసీబీ అధికారులు దాడులు చేసినా మాకేమీ సంబంధంలేదని నెపాన్ని సిబ్బందిపై నెట్టేలా చాకచక్యంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. లంచం డబ్బును నేరుగా తీసుకోకుండా డిజిటల్ మనీగా వివిధ అకౌంట్లకు జమ చేయించడం ఇటీవలి కాలంలో అధికమైందని తెలుస్తోంది. వజ్రకరూరు తహశీల్దార్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్న క్రమంలో లంచం డబ్బులు ఫోన్ పే ద్వారా సన్నిహితుడి ఖాతాకు మళ్లించుకున్న విషయం వెలుగులోకి వచ్చింది. నిత్యం ప్రజలతో సంబంధాలు కల్గిన విద్యుత్, రెవిన్యూ, రిజిస్ట్రేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, డ్వామా, పోలీస్ తదితర కార్యాలయాల్లో లంచావతారాలు అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. మిగిలిన కొన్ని కార్యాలయాల్లో సీజన్లకు తగ్గట్టు కొందరు అధికారుల వసూళ్ళ కొనసాగుతున్నట్లు సమాచారం. కొందరు అధికారులు లంచం డబ్బుల వసూళ్ళకు కిందిస్థాయి సిబ్బందితోపాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కొందరు ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులను మధ్యవర్తులుగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఉరవకొండ ప్రాంతంలో పనిచేసిన, పనిచేస్తున్నటువంటి అధికారులు బినామీల పేరుతో కోట్లాది రూపాయల ఆస్తులను కూడగట్టుకున్నట్లు తెలుస్తోంది. ఏసీబీ అధికారులు ఉరవకొండ ప్రాంతంలో నిర్వహించిన దాడులను ఒకసారి పరిశీలిస్తే బాధితులు పిర్యాదులకు మాత్రమే స్పందించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, అక్రమాలు, ప్రభుత్వ ఆస్తులు, కోట్లాది రూపాయలు విలువచేసే భూములు, సహజ వనరులు ఇసుక, మట్టి, ఖనిజ సందప దోపిడీలకు గురవుతున్నాయని పత్రికల్లో కథనాలు వచ్చినపుడు వాటిని సుమోటోగా తీసుకొని లోతుగా విచారించి అవినీతి అధికారులను పట్టుకున్న దాఖలాలు లేవనే చెప్పాలి. కొందరు అవినీతి అధికారులు ఏసీబీ కదలికపై కూడా ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తున్నారంటే వారి నెట్‌వర్క్ ఎంతవరకు ఉందో అర్థమవుతోంది. అవినీతి అధికారులు చట్టబద్ధంగా చేయాల్సిన పనులు చేయడానికి కూడా డబ్బులివ్వాలని పీడిస్తున్నా ఎవరికి పిర్యాదు చేయాలో, ఏసీబీ అధికారులను ఎలా సంప్రదించాలో తెలియని సామాన్యులు గత్యంతరంలేని పరిస్థితుల్లో వారడిగిన డబ్బులను ముట్టజెప్పి పనులు చేయించుకొంటున్నారు. అవినీతి నిరోధకశాఖ అధికారులు ప్రభుత్వ కార్యాలయాల్లో అతినీతి, అక్రమాలను అరికట్టడానికి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఎలా సంప్రదించాలి, ఎలా పిర్యాదు చేయాలో తెలియజేయాల్సిన అవసరముంది.

# శాంతిభద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసుల సహకారం మరువలేనిది

- జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి - ఘనంగా వీడ్కోలు పలికిన పోలీసు అధికారులు, సిబ్బంది



ఎస్పిని సత్కరిస్తున్న అదనపు ఎస్పి, పోలీసు అధికారులు



ఎస్పికి జ్ఞాపికను అందిస్తున్న గన్‌మెన్‌లు దృశ్యం

**పుట్టపర్తి, జులై 16, ప్రభాతవార్త**

శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసుల సహకారం మరువలేనిదని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి పేర్కొన్నారు. జిల్లానుండి పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పిగా బదిలీపై వెళుతున్న జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డికి మంగళవారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని సాయి అరామంలో జిల్లా అదనపు ఎస్పి ఎన్.విష్ణు అధ్యక్షతన జిల్లాలోని డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలు, ఎస్‌బి, డిపిఓఎఆర్ స్పెషల్ పార్టీ, సెబ్, ట్రాన్స్‌పోర్ట్, తదితర అధికారులు గజమాలలు, దుశ్శాలువలతో సన్మానించి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భగా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి మాట్లాడుతూ, నూతన జిల్లా ఎస్పిగా తాను బాధ్యతలు స్వీకరించిన తరుణంలో హోంగార్డు స్థాయి నుండి ఉన్నతాధికారుల వరకు తనకు పూర్తి సహకారం అందించడం వల్లే విజయవంతంగా విధులు నిర్వహించగలిగానన్నారు. ముఖ్యంగా సార్వత్రిక ఎన్నికల్లో శాంతిభద్రతలను పరిరక్షిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే ప్రముఖులు, అత్యంత ప్రముఖల పర్యటనల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు మీ అందరి కృషి ఎనలేదన్నారు. మీఅందరి సహకారం వల్లే నేడు తనకు ఉన్నతాధికారుల వద్ద మంచి పేరులభించిందని, తనపై నమ్మకంతో మరింత బాధ్యతను పెంచేలా మన్యం జిల్లాకు ఎస్పిగా తిరిగి బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిజిపిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అదనపు ఎస్పి ఎన్.విష్ణు మాట్లాడుతూ, ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి బదిలీపై వెళ్ళడం ఎంతో బాధకరమని, ఒక మంచి అధికారి వద్ద పని చేసిన అనుభూతి తమకు కలిగిందన్నారు. ఎస్పి, ఆయనకుటుంబం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అలాగే డిఎస్‌పిలు, సిఐలు, మాట్లాడుతూ, తాము ఒక సమర్ధవంతమైన అధికారి వద్ద పని చేశామన్నారు. ఎన్నో సవాళ్ళను అధిగమించామంటే అది ఎస్పి సహకారంతోనే సాధ్యమైందని, ఇలాంటి ఉత్తమ అధికారి వద్ద పని చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సెబ్ ఎఎస్ సుబ్రమణ్యం, ఎఆర్‌డిఎస్‌పి జడ్.విజయ్‌కుమార్, దిశాడిఎస్‌పి శ్రీనివాసరావు, జిల్లా డిఎస్‌పిలు వాసుదేవన్, శ్రీలత, కంజక్షన్, బాబాజాన్, శ్రీనివాసులు, ఎవో సుజాత, ఎస్‌బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, సిసి రాఘవేంద్ర, సిఐలు ఎఆర్ ఆర్‌ఐలు, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, డిపిఓ ఎస్‌బి, ఎఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్‌వాడి ఆయాపై విచారణ

-విధులకు గైర్హాజరై..ఉపాధి పనులకు హాజరై - కొందరి ఆరోపణలతో విచారణ నిర్వహించిన అధికారులు



ఆయాను విచారిస్తున్న అధికారుల బృందం

**యాడికి, జూలై 16 ప్రభాతవార్త**

మండలంలోని వెంగన్నపల్లి గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో ఆయాగా విధులు నిర్వహిస్తున్న లాలెమ్మ విధులకు గైర్హాజరై ఉపాధి హామీ పనులకు వెళ్లిందని గ్రామస్తుల నుండి ఆరోపణలు వెలువడడంతో అధికారులు స్పందించారు.

మంగళవారం వెంగన్నపల్లి గ్రామం అంగన్‌వాడి కేంద్రంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ అధికారులుగా లక్ష్మీదేవి, దస్తగిరమ్మ, విజయకుమారిలు గ్రామ పెద్దల సమక్షంలో ఆయా లాలెమ్మను విచారించారు. ఈ ఏడాది మే 16 నుండి 30వతేదీ వరకు ఉపాధి హామీ కూలీగా పనికి వెళ్లినట్లు రుజువులు వున్నట్లు ఉపాధి హామీ పనులకు వెళ్లడం పట్ల లాలెమ్మ నుండి వివరణ కోరారు. ఈ సందర్భంగా విచారణ అధికారులు మాట్లాడుతూ ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు రాజు ఆయా లాలెమ్మ ఉపాధి హామీ పనులకు మే నెలలో వచ్చినట్లు, వివరాలతో సహా విచారణ అధికారులకు వ్రాతపూర్వకంగా పత్రమును అందచేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాగమునిరెడ్డి, త్రినాథ్‌రెడ్డి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

02ATP16_02ATP16.qxd 16-07-2024 PM 10:25 Page 1



## జలజీవన్ పనులను పరిశీలించిన కేంద్ర బృందం



పనులను పరిశీలిస్తున్న కేంద్ర బృందం అధికారులు

**అమరాపురం, జులై 16 ప్రభాతవార్త**

మండలంలోని హేమావతి గ్రామంలో జలజీవన్ మిషన్ కింద జరిగిన పనులను కేంద్ర బృందం అధికారులు అనిల్‌కుమార్ బర్రి, శిశిర్‌కుమార్, బషీర్‌లు మంగళవారం పరిశీలించారు. మండల వ్యాప్తంగా హేమావతి, అమరాపురం, హలుకూరు. బసవనపల్లి, తదితర గ్రామాల్లో కేంద్ర బృందం జలజీవన్ మిషన్ కింద జరిగిన పనులను పరిశీలన నిమిత్తం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ మనోనాయక్, ఇఒఆర్‌డి నాగమణి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ ప్రత్యూష, గ్రామ కార్యదర్శి నరేష్‌బాబులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హేమావతి గ్రామంలోని తాగునీటి ట్యాప్ కనెక్షన్లను, స్వచ్ఛభారత్ వర్మీకంపోస్ట్ షెడ్లు, వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయంలో అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాటర్ క్వాలిటీ ల్యాబ్ టెక్నీషియన్ రఘు, తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన షిప్పింగ్ చైర్మన్



విజయ్‌కుమార్‌కు జ్ఞాపిక అందచేస్తున్న దృశ్యం

**లేపాక్షి, జులై 16 ప్రభాతవార్త**

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి పాపనాశేశ్వర వీరభద్రస్వామి ఆలయాన్ని ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ విజయ్‌కుమార్ దంపతులు సందర్శించారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహాశర్మ, శ్రీనివాస్‌కుమార్‌లు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం విజయ్‌కుమార్ దంపతులకు ఆలయ చరిత్రను వివరించారు. ఈ సందర్భంగా చవితి వినాయకుడు, ఏడు శిరస్సుల నాగేంద్రుడు, అర్ధాంతరంగా ఆగిపోయిన కళ్యాణమండపం, లతామండపం, నాట్యమండపంలో శిల్పాలు, తైలవర్ణచిత్రాలు, ఆలయ చరిత్రను వారికి వివరించారు. నాట్యమండపంలో వేలాడే స్తంభం చరిత్రను తెలుసుకున్నారు. అనంతరం దుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అతిథి మర్యాదలతో ఇఒ నరసింహమూర్తి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పురావస్తుశాఖ బాలకృష్ణారెడ్డి, తహశీల్దార్ బాలనరసింహులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కల పెంపకం



మొక్కలు నాటుతున్న మండల అధికారులు

**బెలుగుప్ప, జులై 16 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల పరిధిలోని ఎరగుడి, సీర్పి, వెంకటాద్రి పల్లి, ఆవులన్న గ్రామాలలో కరువు ఉపాధి పనులకు సంబంధించిన ఎంపిడిఓ సుబ్బరాజు, విస్తీర్ణ అధికారి మాధవరెడ్డి, ఆధ్వర్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు 1200 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సుబ్బరాజు మాట్లాడుతూ.. వర్షాకాలంలో మొక్కలు పెంచడం వల్ల హరిత అనంత ఏర్పాటు చేస్తామని తెలిపారు. అందులో భాగంగా గంగవరం, సీర్పి గ్రామ సచివాలయాలను తనిఖీ చేసి హాజరు పట్టికను, బయోమెట్రిక్‌ను సైతం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సరైన సమయంలో సచివాలయాలకు రావాలని వచ్చిన ప్రజలందరికీ వారు చెప్పిన వివరాలను తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రవికుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాల మధ్య పీర్ల పండుగ

**తాడిమర్రి, జులై 16 ప్రభాతవార్త**



తాడిమర్రిలో ఏర్పాటైన పీర్ల చావిడి

అన్ని వర్గాల ప్రజలకు ఆశీస్సులు అందించే పీర్ల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా మంగళవారం పెద్ద సరిగెత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారి భక్తులు స్వామివారికి చెక్కెర, పానకము, కానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన అగ్నిగుండాన్ని యువత ఉత్సాహంగా పాల్గొని అగ్నిగుండం చుట్టూ తప్పెట్లు, మంగళవాయిద్యాల మధ్య ప్రదక్షిణలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. బుధవారం గ్రామ మెరవని అనంతరం జల్లి కార్యక్రమం జరగనుంది.

## ప్రతిభ చాటిన విద్యార్థినిలు



కేక్ కట్ చేసి వేడుకలు జరుపు కుంటున్న విద్యార్థులు

**ధర్మవరం రూరల్, జులై 16 ప్రభాతవార్త**

ఎస్కే యూనివర్సిటీ ఆరవ సెమిస్టర్ ఫలితాల్లో పట్టణంలోని శ్రీ సత్యకృపా మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీలు తమ ప్రతిభను చాటడం జరిగిందని కరస్పాండెంట్ పెద్దిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. థర్డ్ బీకాంలో డి.చందన 83 శాతం, ఎం.శ్రావణి 82శాతం, పి.తరుణి 81 శాతం, వి.ఇందిరా 80 శాతం సాధించి, ధర్మవరం పట్టణంలోనే అత్యధిక మ ఆర్కులు సాధించిన ఏకైక మహిళా డిగ్రీ కళాశాల మా సత్య కృపా మహిళా డిగ్రీ కళాశాల అని వారు తెలిపారు. తదుపరి కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని తెలిపారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థినీలను కరస్పాండెంట్‌తోపాటు కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, తోటి విద్యార్థినీలు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## కలిసి కట్టుగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నాం

**- బోనాలు తరహాలో చౌడేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు**



సమావేశంలో చర్చిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



అమ్మవారిని దర్శించుకుంటున్న దృశ్యం

**సోమందేపల్లి, జులై 16 ప్రభాతవార్త**

తొగట వీర క్షత్రియుల ఆరాధ్య దైవం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయ కమిటీ, జ్యోతి సంఘం సేవా సమితిల ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయ అభివృద్ధి గణనీయంగా జరుగుతుందని తొగట వీర క్షత్రియ కులస్తులు పేర్కొన్నారు. తెలంగాణాలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే బోనాలు పండుగ మాదిరిగానే తొగట వీరక్షత్రియుల ఆరాధ్య దైవం చౌడేశ్వరి దేవి జయంతి ఉత్సవాలను నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తీర్మాణం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవాలయంలో తొగట వీర క్షత్రియులు, పద్మశాలి, దేవాంగం కులస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. సభ్యులు మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిద్దామన్నారు. గ్రామంలో ప్రతి ఇంటి నుంచి బోనాలు తీసుకొని వచ్చే విధంగా చూడాలన్నారు. అందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. ప్రతి సంవత్సరం అమ్మవారికి జ్యోతులు, దసరాకు నవరాత్రి ఉత్సవాలు, అమ్మవారి జయంతిని ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఇంకా బ్రహ్మాండంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ వీవర్ సిసి హరి, డిసి అశోక్, పూజారి ఈశ్వరయ్య, తూమకుంట వెంకటరాముడు, గట్టా మహేంద్ర, రంగనగోపాల్, నిమ్మకాయల ప్రసాద్, సిఎన్ లక్ష్మినారాయణ, బండారు శ్రీనివాసులు, బీరే కేశవ, రుశీశ్వర్, రామాంజినేయులు, పామిశెట్టి ఈశ్వర్, పామిశెట్టి గోపినాథ్, ఎర్రజోడు జయరాములు, డిబి అశోక్, అమర్‌నాథ్, వెంకటేషులు, గట్టాబాబు, గట్టా మంజు, భాస్కర్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సుర్ణముఖి కల్వర్టు ధ్వంసమై రేండుళ్లు

**- నేటికీ రాకపోకలకు ఇబ్బంది పడుతున్న ప్రజలు**



కల్వర్టు ధ్వంసమైన దృశ్యం

**అగళి, జులై 16 ప్రభాతవార్త**

సువర్ణ ముఖి నదికి అడ్డంగా అగళి-ఇరిగేపల్లి మధ్య నిర్మించిన కల్వర్టు ధ్వంసమై రెండేళ్లు కావస్తోంది. ఇప్పటికీ దాని స్థానంలో కొత్తకల్వర్టు నిర్మించకపోవడంతో వాహన దారులు, ముఖ్యంగా బస్సులు, ట్రాక్టర్లు, లారీలు లాంటి వాహనాలు తిరగలేనిపరిస్థితి. కర్ణాటక రాష్ట్ర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు ఆ రోడ్డు ద్వారానే ప్రయాణించే వారు. ఏ 20 శాతమో 30 శాతమో కాకుండా కల్వర్టు మొత్తం ఎత్తి పోవడంతో చాలా ఇబ్బంది కరంగా మారిందని, సత్వరమే ధ్వంసమైన కల్వర్టు స్థానంలో నూతన కల్వర్టు నిర్మించాలని మండల కేంద్రమైన అగళి, ఇరిగేపల్లి ప్రజలు కోరుతున్నారు.

## సబ్ కలెక్టర్ పర్యటనతో శుభ్రమైన పిహెచ్‌సి

**- 24 గంటల్లో ఆసుపత్రి అంతా శుభ్రం**

**అగళి, జులై 16 ప్రభాతవార్త**



శుభ్రం చేయించిన తహశీల్దారు, డాక్టర్

పెనుకొండ సర్పంచు అపూర్వ భరత్ సోమవారం అగళి మండలంలో ఆకస్మిక పర్యటన చేసి అగళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిశితంగా పరిశీలించి ఆసుపత్రి ఆవరణాన్ని ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించి వె ళ్లిన 24 గంటల్లో తహశీల్దారు వెంకటేశ్వర్లు, డాక్టర్లు శివానంద, గాయత్రి, సిబ్బంది నర్సా రెడ్డి, భూషణ్‌నాయక్, సుబ్బయ్య తదితరులు ఆసుపత్రి ఆవరణాన్ని శుభ్రం చేయించారు. అపూర్వ భరత్ పర్యటన అగళి ఆసుపత్రికి మంచి జరిగిందని రోగులు అనుకుంటున్నారు.

## అనారోగ్యంతో వైకాపా నాయకుడు మృతి

**అమరాపురం, జులై 15 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే

మండలంలోని కె.శివరం గ్రామానికి చెందిన సీనియర్ వైకాపా నాయకుడు శివ కుమార్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ సందర్భంగా మడకశిర మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి మృతుని భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివకుమార్ కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని నింపి పార్టీ మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా వుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సోమశేఖర్ గౌడ్, తిమ్మప్ప, దివాకర్, తిప్పేస్వామి, శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఆకస్మిక తనిఖీ



సచివాలయాన్ని సందర్శిస్తున్న ఎంపిడిఒ

**అమరాపురం, జులై 16 ప్రభాతవార్త**

మండలంలోని మద్దనకుంట, తమ్మదేపల్లి, వలస, అగ్రహారం సచివాలయాలను ఎంపిడిఒ భాస్కర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని సిబ్బంది హాజరు రిజిస్టర్‌తో పాటు మూమెంట్ రిజిస్టర్లను పరిశీలించారు. అదేవిధంగా సచివాలయం సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించి పారిశుధ్యం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్టపర్తికి చేరిన మహారాష్ట్ర భక్తుల దిండి యాత్ర



భజనలు ఆలపిస్తూ పుట్టపర్తికి చేరుకున్న మహారాష్ట్ర సాయిభక్తులు

**పుట్టపర్తి రూరల్ జులై 16 ప్రభాతవార్త**

ఆనవాయితీగా గత 30 సంవత్సరాలు నుండి ఆషాడ ఏకాదశి ఉత్సవాలను పుట్టపర్తి శ్రీసత్యసాయి సన్నిధిలో నిర్వహించడం కోసం మహారాష్ట్ర నుండి 2500 భక్తుల దిండి యాత్రలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం పుట్టపర్తి చేరుకున్నారు. మహారాష్ట్ర లో ఆ రాష్ట్ర రైతులు పాండురంగని దైవసన్నిధి అయిన పండరీపురానికి వెళతారు. అదే రీతిలో సత్యసాయి భక్తులు సత్యసాయిలో పాండురంగడు కొలువై ఉన్నాడని దిండియాత్ర చేపట్టి పుట్టపర్తికి వచ్చినట్లు భక్తుల విశ్వాసం వారు మహారాష్ట్ర నుండి వేరుగా ధర్మవరం రైల్వేస్టేషన్ చేరుకొని అక్కడ నుండి పాదయాత్రగా చేసుకుంటూ శ్రీసత్యసాయి భజన సంకీర్తనలను ఆలపిస్తూ రెండు రోజులు పాటు ధర్మవరం నుండి పాదయాత్రగా చేసి పుట్టపర్తికి చేరుకున్నారు. వారికి శ్రీసత్యసాయి ట్రస్ట్ సభ్యులు అన్ని సౌకర్యాలను కల్పించారు. ఈ బృందం సత్యసాయి సన్నిధిలో రెండు రోజులు పాటు భజనలు సంకీర్తనలు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సోమవారం ధర్మవరం నుండి కొత్తచెరువు చేరుకుని అక్కడనుండి మంగళవారం ఉదయం సత్యసాయి సంకీర్తనలు భజనలు పాటలతో పాదయాత్ర చేసుకుంటూ పుట్టపర్తికి చేరుకున్నారు.

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ అధికారులు

**గోరంట్ల జులై 16 ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా ఐసిడిఎస్ పిడి నాగమల్లేశ్వరి ఆదేశాల మేరకు సోమందెపల్లి ప్రాజెక్టు గోరంట్ల పట్టణంలోని గిరిజన గురకుల బాలికల పాఠశాల నందు విద్యార్థులకు బాల్యవివాహాలను అరికట్టాలని, బాలల హక్కుల గురించి బాలల చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ సెంటర్ నందు కమ్యూనిటీ లెవెల్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్‌కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత డిసిపియు సిబ్బంది, కౌన్సిలర్ శివలత ఔట్రిచ్ వర్కర్ లక్ష్మి ప్రసన్న, ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ స్టాఫ్, అంగన్వాడీ టీచర్స్, విద్యార్థులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## వారపు కూరగాయల సంత వేలం



వేలంపాటను నిర్వహిస్తున్న పంచాయితీ అధికారులు

**గోరంట్ల జులై 16 ప్రభాతవార్త**

గోరంట్ల గ్రామపంచాయితీ పరిధిలోని వారపు కూరగాయల సంత మంగళవారం వేలం నిర్వహించడం జరిగింది. ఈ వేలంలో 8నెలల కాల పరిమితికి గాను 22 లక్షల3వేల రూపాయలకు పలికింది, 2025 మార్చి31వరకు వారపు కూరగాయల సంత సుంకం వసూలు కోసం గ్రామ పంచాయితీ కార్యదర్శి బాబురావు సర్పంచ్ సరోజా నాగే నాయక్, ఉపసర్పంచ్ రాజారెడ్డి, ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించాగా 22లక్షల3వేల రూపాయలకు నాగరాజు సంతను దక్కించుకున్నారు. అయితే గత ఏడాది 12 నెలలకు 33లక్షల60వేల ఆదాయం రాగా ప్రస్తుతం ఎనిమిది నెలల గడువుకు మాత్రమే 22 లక్షల ఆదాయం చేరిందన్నారు. ఈ వేలంపాటలో గ్రామవార్డు సిబ్బంది. వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## భేటీ బచావో-భేటీ పడావో కార్యక్రమం



అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సిబ్బంది

**గోరంట్ల జులై 16 ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా ఐసిడి ఎస్ పిడి నాగమల్లేశ్వరీ ఆదే శాల మేరకు గోరంట్ల మండలం లోని గోరంట్ల 5 అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వై జర్ రజిత అధ్యక్షతన భేటీ బచావో-భేటీ పడావో కమ్యూ నిటీ లెవెల్ కార్యమ్రం నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఐసిడిఎస్ జిల్లాకౌన్సిలర్ శివలత, అవుట్ రిచ్ వర్కర్ లక్ష్మిప్రసన్న హజరయ్యారు. బాల్య వివాలను గురించి బాలల హక్కుల గురించి బాలల చట్టాలపై వివరించి, వాటి నుండి వచ్చే అనర్థాలను వివరిసూ్త లబ్దిదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు నాగమణి, మంజుల, లబ్దిదారులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

**బత్తలపల్లి, జులై 17 ప్రభాతవార్త**



మృతిచెందిన వీరనారమ్మ

మాల్యవంతం గ్రామ సమీపంలో ఈ నెల 8న బొలెరో వాహనం బోల్తా పడిన ఘటనలో గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతి ,చెందినట్లు బత్తల పల్లి పోలీసులు తెలిపారు. వివరాలలోకి వెళితే తాడిమర్రి మండలం నార్శింపల్లి గ్రామానికి చెందిన 16మంది కూలీలు ఈ నెల 8వ తేదీన నార్పల మండలానికి చీని కాయలు కోసేందుకు బొలెరో వాహనంలో వెళ్లారు. వారు తిరిగి స్వగ్రామానికి అదే బొలెరోలో వస్తుండగా మండలంలోని మాల్యవంతం సమీపంలో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సాకే వీరనారమ్మ(48)ను అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు మంగళవారం ఆసుపత్రికి వెళ్లి పోస్టుమార్టం అనంతరం బంధువులకు మృతదేహన్ని అప్పగించారు. మృతురాలికి ఒక కుమారుడు వున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో నలుగురు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందు తుండగా వారిలో ఒకరు మృతిచెందగా మరో ముగ్గురు చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

**ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో**

## వైపి రమేష్ పుట్టన రోజు వేడుకలు

**కళ్యాణదుర్గం టౌన్, జులై 16 ప్రభాతవార్త**



కేక్‌ను కట్ చేస్తున్న దృశ్యాలు

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో వాల్మీకి ముద్దు బిడ్డ టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ వైపి రమేష్ పుట్టిన రోజు వేడుకలను బెంగుళూరు లోని కార్యాలయంలో రాజగోపాల్‌తో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శర్మాస్ వలితో కలిసి వైపి రమేష్ పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే స్వయంగా కేక్ తెప్పించి రమేష్‌తో కేక్ కట్ చేయించారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని దేవున్ని మనసారా కోరుకున్నారు. వైపి రమేష్ బిసిల్లో బలమైన నాయకుడిగా మున్సిపాలిటీ మొదటి చైర్మన్‌గా మున్సిపాలిటీ అభివృద్ధిలో చెరగని ముద్ర వేసుకున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కొనియాడారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత



మృతి చెందిన రైతు, ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**కుందుర్పి, జులై 16 ప్రభాతవార్త**

కుటుంబ పోషనే భారంగా ఉంటూ వ్యవసాయ పనుల్లో నిమిత్తమై మంగళవారం ఉదయం కరెంట్‌షాక్‌తో మృతి చెందిన నిరుపేద కుటుంబ యువ రైతు దేవరాజు మృతి చెందడం ఎంతో బాధాకరమని హృదయం చెల్లించి ఆ నిరుపేద కుటుంబానికి అదే గ్రామానికి చెందిన వ ఐఎస్ఆర్‌సిపి యువ నాయకుడు ఎస్.బాబు (5వేలు) ఆర్థిక చేయూత అందించడం ఎంతో గర్వించ దగ్గ విషయమని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. ఆయన మృతి చెందడంతో వైఎస్ఆర్‌సిపికి తీరని లోటని వైసిపి నాయకులు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని వైసీపీ నాయకులు గ్రామ సర్పంచి కొమ్ము హనుమంతరాయుడు, ఎంపిటిసి ఓబిలేసు, రామదాసు లెనిన్ బాబు తదితరులు నివాళులు అర్పించడం జరిగింది.

## మొక్కలు నాటిన స్పెషల్ అఫీసర్

**బ్రహ్మసముద్రం జులై 16 ప్రభాతవార్త**



మొక్కలు నాటుతున్న దృశ్యం

మండంలోని నాగిరెడ్డి పల్లి గ్రామంనుండి ఫారెస్ట్ వరకు ఉపాధిహామి పథకం లో భాగంగా అవెన్యూ ప్లాంటేషన్‌ద్వారా రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమంలో మండల స్పెషల్‌అఫీసర్ రమేష్ నాయక్, ఎంపిడీఓ దాసా నాయక్ ఈసి జయప్రకాష్, ఏపిలో అవినాష్, టెక్నికల్ అసిస్టెంట్‌లు పండరీష్, వన్నూరుస్వామి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలునాటి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు.

## మొక్కలు నాటిన ఉపాధి సిబ్బంది



మొక్కలు నాటుతున్న తెదేపా నాయకులు

**రాయదుర్గం, జులై 16 ప్రభాతవార్త**

రాయదుర్గం మండల పరిధిలోని మల్లాపురం పంచాయితీలోని మల్లాపురం తాండాకు వెళ్లే రహదారిలో ఉపాధి పథకం క్రింద మంగళవారం మొక్కలు నాటారు. ఏపిఓ దేవరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో దాదాపు రెండు కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా ఆవెన్యూ ప్లాంటేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సిద్దప్ప, మేస్త్రి సిద్దప్ప, సర్పంచ్ కుమారుడు చంద్రశేఖర తదితరులు పాల్గొన్నారు.

## సరిగేత్తు వేడుకల్లో పాల్గొన్న కాలవ భరత్



స్వామివారిని దర్శించుకుంటున్న కాలవ భరత్

**రాయదుర్గం, జులై 16 ప్రభాతవార్త:**

పట్టణంలో మొహరం వేడుకల్లో భాగంగా మంగళవారం తొమ్మిదవ రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పెద్ద మసీదు, ఉచ్చుబాయి మసీదు, కుమ్మరి మసీదు, నిమ్మకాల మసీదు తదితర పీర్ల చావిడిలో వేడుకలను జరుపుకున్నారు. అనంతరం పట్టణంలోని బళ్లారి రోడ్డులో ఉన్న ఉచ్చుబాయి మసీదులో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు, యువ నాయకుడు కాలవ భరత్ ఉచ్చుబాయి పీర్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పట్టణంలోని కుమ్మరి మసీదులో ఉన్న పీర్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్న ప్రసాదాలు, పానకాలు అందించారు. ఈ కార్యక్రమాల్లో కుమ్మరి మసీదుకు చెందిన కౌన్సిలర్ డిష్ గోవిందు, మేకల సంతోష్, శివ ప్రసాద్, మామిల్ల దివాకర్, నూరినారాయణ, రమేష్, రాయల్ రమేష్, ముజావర్ రహంతుల్లా, తిప్పేస్వామి, మహేష్, కాలనీ వాసులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 20న మేజర్ గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం

**-పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్**

ఉరవకొండ, జులై 16 ప్రభాతవార్త

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం ఈనెల 20వ తేదీన శనివారం ఉదయం 11 గంటలకు పంచాయతీ కార్యాలయంలో జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన జరిగే సమావేశానికి సభ్యులందరూ హాజరుకావాలని కోరారు.

03ATP16_03ATP16.qxd 16-07-2024 PM 10:22 Page 1



## న్యాయవాదిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి
### - కదిరి బార్ అసోషియేషన్ అధ్యక్షులు డిమాండ్

కదిరి, జులై 16 ప్రభాతవార్త

న్యాయ వాది రామస్వామి నాయుడుపై దాడిచేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని కదిరి బార్ అసోషియేషన్ అధ్యక్షులు నాగేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కదిరి బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాది రామస్వామినాయుడుపై దాడిచేసిన నింధితులను అరెస్టు చేయాలంటూ రిలే నిరాహ్వార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదిల నిరాహార దీక్షకు వివిధ ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా బార్ అసోషియేషన్ అధ్యక్షులు నాగేందర్‌రెడ్డి, రమేష్‌నాయుడు, సురేంద్ర, ప్రభాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ.. గత నెల 28వ తేదిన న్యాయవాది రామస్వామినాయుడు కార్యాలయంలోకి తలుపుల గంగాధర్, అతని అనుచరులు దాడి చేసి గాయ పరిచారు. దాడి చేసిన రోజే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, ఫజర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. అయితే ఇంత వరకు నింధితులను అరెస్టు చేయకపోగా తిరిగి ఫిర్యాదు దారుడిపైనే కేసు నమోదు చేయడం జరిగిందని, ఈ పద్దతి ప్రజాస్వా మ్యంలో దేనికి సంకేతం అని ప్రశ్నించారు. ఒక న్యాయవాదిపై దాడి జరిగితే ఇంత వరకు దోషులను న్యాయస్థానంలో హాజరు పర్చక పోవడం ఇక సామా న్యుల పరిస్థితి ఏంటంటూ అన్నారు. దాడి చేసిన వారు పబ్లిక్‌గా, స్టేషన్‌లో యదేచ్ఛగా తిరుగుతూ ప్రజ లను భయబ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. దాడి చేసిన వారిపై ఇప్పటికే నాలుగు, ఐదు కేసులు ఉన్నాయని, వీరిని వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు.



నిరాహార దీక్ష చేపట్టిన న్యాయ వాదులు

కా ర్యక్రమంలో అసోషియేషన్ సభ్యులు కె.ఎస్. ప్రభాకర్‌రె డ్డి, ఎన్. సత్య నారాయణగుప్తా, ఎల్. లోకేశ్వర్‌ఱెడ్డి, పిసి.భై రవ ప్రసాద్, నాగేంద్ర ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందా దుల్లా ఖాన్, గోవిందు నాయుడు, కమలాకర్, న్యాయ వాదు లు టివిఎస్. శివ ప్రసాద్, చౌడప్ప, అంబటి శివ ప్రసాద్, దశరత్ నాయక్, నరేంద్ర, నరేష్‌రెడ్డి, జ్ఞాన వర్దన్‌రెడ్డి, ప్రభాకర్, కాలేనాయక్, కృష్ణనాయక్, బార్ అసోషియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మన గ్రోమోర్ ఎరువులతో అధిక దిగుబడులు - శాస్త్రవేత్త డాక్టర్ చక్రధర్

ఓబుళదేవరచెరువు, జూలై 17, ప్రభాతవార్త : నాణ్యమైన, కల్తీలేని మన గ్రోమోర్ ఎరువులు వాడితే అధిక దిగుబడులు సాధించవచ్చునని శాస్త్రవేత్త డాక్టర్ చక్రధర్ రైతులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని హెచ్‌పీగ్యాస్ కార్యాలయం సమీపంలో మన గ్రోమోర్ నూతన శాఖను డాక్టర్ చక్రధర్‌తో పాటు ఏరియా మేనేజర్ కలందర్, భానుప్రకాష్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.... కాలనుగుణంగా వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికతను జోడించి అధిక దిగుబడులు సాధించేందుకు అనునిత్యం కొత్త ప్రయోగాలకు మనగ్రోమర్ సంస్థ పరిశోధనలు చేస్తోందన్నారు. రైతుల సంక్షేమమే పరమావధిగా పాటుపడుతున్న సంస్థ మనగ్రోమోర్ అన్నారు. ఆర్గానిక్ ఎరువుల ప్రాముఖ్యతను వివరించారు. ఎరువులు, పురుగుమందుల నాణ్యతకు మన గ్రోమోర్ పెద్దపీట వేస్తోందన్నారు. వివిధ పంటలకు సంబంధించి సలహాలు, సూచనలు మన గ్రోమోర్ సిబ్బంది నుండి పొంద వచ్చునని వెల్లడించారు. ఇదే సందర్భంలో కోరమాండల్ మరియు ఐఐటి బొంబాయి వారి సంయుక్త ఆధ్వర్యంలో నానో సాంకేతికత ఉపయోగించి తయారు చేసిన ద్రవరూప డిఏపిని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మేనేజర్ ప్రసాద్, సిబ్బందితో పాటు రైతులు పాల్గొన్నారు.



మన గ్రోమార్ నూతన శాఖను ప్రారంభిస్తున్న శాస్త్రవేత్త డాక్టర్ చక్రధర్

## జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించే కార్యక్రమం

గాండ్లపెంట, జులై 16 ప్రభాతవార్త

కుష్టు వ్యాధి మైకో బ్యాక్టీరియం లెప్రే అను బ్యాక్టీరియా వలన వస్తుంది. పసుపుకు ఉమ్మడం వలన, దగ్గడం వలన గాలి ద్వారా వ్యాప్తి చెందుతాయి. వ్యాధి లక్షణాలు కనిపించడానికి 5 నుంచి 7 సంవత్సరాలు పట్ట వచ్చని డాక్టర్ మహేశ్వర మారుతీ పేర్కొన్నారు. మంగళవారం వారు కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుష్టు వ్యాధిని గుర్తించడానికి మొదటి లక్షణం చర్మంపై స్పర్శలేని రాగి రంగు మచ్చలు పొదలు, లావుగా మారిన/నొప్పితో కూడిన నరములు కాళ్లు లేదా చేతుల కండరాలతో బలహీనత చేతులు/పాదాలు/ నరములలో తిమ్మర్లుగా అనిపించడం నొప్పిగా/పాదాలలో ఉండటం/అనిపి ంచని పుండ్లుచే కళ్ల పూర్తి మూసుకోలేకపోవడం చేతులలో చెవి తమ్మెలు మందంగా మారడం, చర్మంపై/చెవి తమ్మెలపై బుడిపెలు ఉండటం, కాళ్ల నుంచి చెప్పులు జారిపోవడం, మీరు ఈ పని చేయగలరేమో చూడండి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, కుష్టు వ్యాధి చిహ్నములు పట్టణ ఆరోగ్య, లక్షణాల కోసం కేంద్రములో ఎడిటియు పరీక్ష నిర్వహించి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో డా. బాబాఫకృద్దీన్, విజయకుమార్ హెల్త్ ఎడ్యుకేటర్, రెడ్డికుమారరెడ్డి, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్, పార్వతమ్మ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## హరిత అనంత కింద మొక్కలు నాటే కార్యక్రమం

పుట్లూరు,
జూలై 16 ప్రభాతవార్త

మండలంలోని చింతకుంట, కడవ కల్లు గ్రామాలకు రోడ్డుకు ఇరువైపులా హరిత అనంత ప్లాంటేషన్ కార్యక్రమం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కందికాపుల గ్రామ సర్పంచు శివరామయ్య పూజలు నిర్వహించి మొక్కలు నాటే కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి వాటిని సంరక్షించా లని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దస్తగిరి, ఏపిఓ చెన్నకేశవులు, ఇసి విజయ నాగేంద్రరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ వెంగళరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ నాగమునీంద్ర, తదితరులు పాల్గొన్నారు.



మొక్క నాటు తున్న సర్పంచు శివ రామయ్య

## అగాపే ఆశ్రమంలో అన్నదానం

యాడికి, జూలై 16 ప్రభాతవార్త

మండల కేంద్రం కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో వున్న అగాపే ఆశ్రమంలో మంగళవారం అ న్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కమలపాడు గ్రామానికి చెందిన కాశీవిశ్వ నాథ్ తన స్నేహితుడైన నాగేం ద్రరెడ్డి ప్రథమ వర్ధంతి సంద ర్భంగా ఆశ్రమంలోని వారికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు రాజు, మురళి, శేఖర్, దాసు, తదితరులు పాల్గొన్నారు. ఆశ్రమ నిర్వాహకులు బత్తుల ప్రసాద్, వృద్ధులు వారికి కృతజ్ఞతలు తెలియచేశారు.



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

తాడిపత్రిఅర్బన్, జూలై 16 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని అశోక్‌పిల్లర్ వద్ద వున్న హజరత్ సిద్దిబాష దర్గా వద్ద బుధవారం ఫ్రెండ్స్ సహారా సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మొహరం పండుగను పురస్కరించుకుని బుధవారం ఉదయం 10 నుండి సాయంత్రం 4 గంటల వరకు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. కావునా ఆసక్తి గల వారు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు. రక్తదానం చేయాలనుకునేవారు 9908052610, 9030496400, 7032551237, 9652292173, 9885064595కు సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

## ఫించన్ లబ్దిదారులపై విచారణ
### -వెంగన్నపల్లిలో లబ్దిదారులతో విచారించిన ఎంపిడిఓ సావిత్రి

యాడికి,
జూలై 16 ప్రభాతవార్త

మండలంలోని వెంగన్నపల్లి గ్రామంలో మంగళవారం ఎంపిడిఓ సావిత్రి ఆధ్వర్యంలో సామాజిక ఫించన్లపై లబ్దిదారులతో విచారణ జరిపారు. కొందరు దొడ్డిదారిన వికలాంగత్వ దృవీకరణపత్రాలు, ఆధార్‌లో వయస్సు మార్పులతో ఫించన్లు పొందుతున్నారని కొందరి ఆరోపణ, స్పందించిన అది .కారులు మంగళవారం వెంగన్నపల్లి గ్రామంలో ప్రతి వీధి తిరిగి లబ్దిదా రులతో మాట్లాడారు. ఫించన్ లబ్దిదారులతో వివరాలు నమోదు చేసుకుని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇఓఆర్‌డి వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.



ఫించన్‌దారులను విచారిస్తున్న ఎంపిడిఓ సావిత్రి

## సొసైటీల కంప్యూటరీకరణ వేగవంతం చేస్తాం
### - జిల్లా సహకార అధికారి అరుణకుమారి

అనంతపురం ఓల్డ్‌టౌన్,
జూలై 16 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని 67 సహకార సొసైటీల కంప్యూటరీకరణ వేగవంతం చేస్తామని జిల్లా సహకార అధికారి అరుణకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ప్రభాతవార్తతో మాట్లాడుతూ జిల్లా పరిధిలో వున్న అన్ని సొసైటీల్లోని ఖాతాదారుల వివరాలను కంప్యూటర్ రిజిస్ట్రేషన్ చేస్తున్నామని ఇందుకోసం సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందచేశామని కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దేశంలోని అన్ని సొసైటీలు కంప్యూటరీకరణ జరుగుతోందని ఇందులో భాగంగా అనంతపురం జిల్లాలోని రాచనపల్లి సొసైటీ పాలన వ్యవహారాలు కంప్యూటరైజేషన్ పూర్తయిందని పేర్కొన్నారు. మిగిలిన సొసైటీల కంప్యూటరైజేషన్ ప్రక్రియ జరుగుతోందని ఇందుకు అవసరమైన నిధులను ఆప్కాబ్ సమకూరుస్తుందని ఆమె తెలిపారు.



జిల్లా సహకార అధికారి అరుణకుమారి

## ప్రభుత్వ పథకాలు పొందాలంటే కౌలు రైతు కార్డు తప్పనిసరి - మండల వ్యవసాయ అధికారి భారతి

నల్లచెరువు,
జూలై 16, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రవికుమార్, మండల వ్యవసాయ అధికారి భారతిల ఆధ్వర్యంలో విఆర్‌ఓలకు, రైతు సేవ కేంద్రం సిబ్బందికి మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ తహసిల్దార్ రవికుమార్ మాట్లాడుతూ రైతులు వారి వారి పొలాలకు సంబంధించిన విత్తనాలు, పంట భీమా, ఎరువులు, పంట నష్టం వంటి ప్రభుత్వ పథకాలు పొందాలంటే కౌలు రైతు కార్డు తప్పనిసరి అని, కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డు ఇవ్వాలని, భూమిలేని కౌలుదారులు ఈసిసిఆర్‌సి కార్డు పొందడానికి అర్హులని అన్నారు. ఈ కార్డు పరిమితి 11 నెలలు ఒప్పందం చేసుకొని భూమి యజమానికి ఒప్పందంతో ఇవా ్వలి, కౌలుదారునికి పంట రుణాలు, ఇతర ప్రభుత్వ పథకాలు సిసిఆర్‌సి కార్డు ఉంటే ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. దీని కొరకు భూమి పాసు పుస్తకం జిరాక్స్, కౌలు రైతు ఆధార్‌కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లు జతపరిచి గ్రామ సచివాల యం విఆర్‌ఓ ద్వారా కౌలు కార్డు పొందాలని తెలిపారు. ఈ సమావేశంలో విఆర్‌ఓలు, విఏఏలు, వివిహెచ్ ఏలు, విఎస్‌ఏలు, హెచ్‌ఓ లావణ్య, తదితర వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



రైతు సేవా కేంద్రం సిబ్బందికి కౌలు రైతులపై అవగాహన కల్పిస్తున్న ఏఓ భారతి

## ఘనంగా మొహరం ఉత్సవాలు
### - బాదుల్లా స్వామి ఊరేగింపు

తనకల్లు, జూలై 16, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొక్కంటిక్రాస్‌లో మొహరం ఉత్సవాలు దస్తగిరి కుమారుడు అయూబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటా బాదుల్లా స్వామి పీర్లను ఇంటింటా మెరవన నిర్వహించారు.

సంతానం లేని వారికి ఈ పీర్లకు మ్రొక్కు కుంటే సంతానం కలుగుతుం దని భక్తుల నమ్మకం. అదేవిధంగా భక్తులు వారి వారి మ్రొక్కుబడులును తీర్చుకుంటారు. ఈ పీరు దిగేపల్లిలో దస్తగిరి వారి తాతల కాలము నుండి ఉందనీ, అదే ఊర్లో ఉత్స వాలు నిర్వహించుకుంటారు. ప్రతి సంవత్స రం కొక్కంటి క్రాస్‌లో ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ముజావరీ అలీ, మురళి, మస్సూర్, మనీ, శ్రీకాంత్, గ్రామప్రజలు పాల్గొన్నారు.



కొక్కంటి క్రాస్‌లో బాదుల్లా స్వామి ఊరేగింపు

## పెడబల్లి రోడ్డు బురదమయం....

నంబులపూలకుంట, జూలై 16, ప్రభాతవార్త:

ఇటీవల కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రంలోని పెడబల్లి రోడ్డు బురదమయమై వాహనదారులకు, పాదాచారులకు, కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బందులకు గురవతున్నారు. పెడబల్లి రోడ్డు సరిగా లేకపోవడం వల్ల అందులో వర్షపు నీరు, మురుగు నీరు ఎక్కడిక్కడ నిలువ ఉండటం వల్ల దుర్వాసనతో పాటు దోమల ఉత్పత్తికి కారణమవుతున్నాయి. కావున మండల అధికారులు త్వరితగతిన స్పందించి సమస్యల పరిష్కరించాలని గ్రామస్తులు, వాహనదారులు తెలిపారు.



వర్షపు నీరు నిలువ ఉండి ఇబ్బందికరంగా ఉన్న పెడబల్లి రోడ్డు




## బెంగళూరు శివారలో గంజాయి దుండగుడి పైన పోలీసుల కాల్పులు :

బెంగళూరు, జూలై16, ప్రబాతవార్త ప్రతినిధిః బెంగళూరు నగర శివారులోని హోసకోట సమీపంలో మంగళవారం మధ్యాహ్నం ఒక గంజాయి దుండగుడిని అరెస్టు చేసేందుకు వెళ్లిన పోలీసులపైన వేటకొడవలితో దాడి చేయటంతో పోలీ సులు కాల్పులుజరిపారు. పోలీసు ఇన్‌స్పెక్టర్ గంజాయి దుండగుడు అశోక్‌పై న కాల్పులు జరిపి అరెస్టు చేశారు. సదరు దుండగుడి కాళ్లపైన రివాల్వ ర్‌తో కాల్చటంతో దుండగుడు కిందపడిపోయాడు. పోలీసులు అతడిని అదుపులోనికి తీసుకున్నారు.

## విజయపురలో రోడ్డు ప్రమాదం : ముగ్గురు మృతి

విజయపుర, జూలై 16, ప్రభాతవార్త ప్రతినిధి : విజయపుర జిల్లాలో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ కారును ఢీకొట్టడంతో ముగ్గురు వ్యక్తులు స్థలంలోనే మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బసవనబాగేవాడి ప్రాంతంలో ఒక కారులో వెళుతున్న వారిని ఎదురు నుంచి వచ్చిన లారీ ఢీకొట్టడంతో మల్లణ్ణ, పరశురాం, రేవణ్ణ సిద్దయ్య అక్కడికక్కడె మృతి చెందారు. పోలీసులు లారీ డ్రయివరును అదుపులోనికి తీసుకున్నా రు. ఈమేరకు బసవన బాగేవాడి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది.

## రాయచూరు జిల్లాలో పీర్ల అగ్నిగుండంలో పడి వ్యక్తి మృతి :

రాయచూరు, జూలై 16, ప్రభాతవవార్త ప్రతినిధి : రాయచూరు జిల్లాలో మంగళవారం వేకువజామున ఒక గ్రామంలో మొహరం పండుగ కోసం పీర్ల చావిడి వద్ద ఏర్పాటు చేసిన అగ్నిగుండంలో జారిపడి భక్తుడు మృతి చెందిన విషాద సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మస్కి తాలూకా బొమ్మనాళ్ గ్రామంలో జరిగిన పీర్ల పండుగలో యవనప్ప నాయక్ (47) అనే భక్తుడు పీర్లను పట్టుకుని గుండం దాటుతుండగా అదుపుతప్పి నిప్పుల గుండంలోనికి హఠాత్తుగా పడిపోయాడు. మంటలు జోరుగా ఉండటంతో భక్తుడు సహాయం కోసం అరిచినా ప్రయోజనం లేకపోయింది. చాలా మటుకు వళ్లు కాలిపోవటంతో భక్తుడు ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకు వెళ్లేలోపు మృతి చెందాడు. రాయచూరు జిల్లాలో మొహరం పండగ ఇవాళే ప్రారంభం అయ్యింది.

## హాసన్ జిల్లాలో జోరు వానలు :అదుపు తప్పి చెరువులోనికి దూసుకువెళ్లిన కారు : ప్రయాణీకుల రక్షణః

హాసన్, జూలై 16, ప్రభాతవార్త ప్రతినిధి : హాసన్ జిల్లాలో కురుస్తున్న జోరు వానల వలన మంగళవారం ఉదయం ఒక కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెరువులోనికి దూసుకు పోయింది. స్థానికులు కారులోని ప్రయాణీకులను కాపాడారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు హాసన్ జిల్లా ఆలూరు తాలూకా మెయిన్ రోడ్డు గుండా హాసన్ వైపునకు వస్తున్న కారు వేగంలో అదుపుతప్పి మతద కొప్పల్ గ్రామం వద్ద చెరువులోనికి దూసుకువెళ్లింది. ఈ ప్రమాదాన్ని చూసిన స్థానికులు వెంటనే నీటిలో మునిగిపోతున్న కారు అద్దాలు పగలగొట్టి ముగ్గురుని రక్షించారు. జెసిబిని రప్పించి కారును చెరువు నీటిలోనుంచి బయటకు తీశారు. ఈప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. పోలీసులు ప్రమాదం జరిగిన స్థలానికి వచ్చి పరిశీలించారు.

## దావణగెరె వద్ద నిండుగా ప్రవహిస్తున్న తుంగభద్ర : 20అంగల్లు నీట మునక

దావణగెరె, జూలై16, ప్రభాతవవార్త ప్రతినిధి : దావణగెరె జిల్లా హరిహర వద్ద మంగళవారం తుంగభద్ర నది నిండుకుండలాగా ప్రవహిస్తుండటంతో అక్కడి ఉక్కడ గాత్రి దేవాలయం స్నానఘట్టం వరద నీటితో మునిగిపోవటంతో ఆలయం అధికారులు ఉక్కడగాత్రి దేవాయలం రోడ్డును మూసివేశారు. భక్తులు రాకుండా ముందుగా హెచ్చరికలు చేశారు. చిక్కమగళూరు, శివమొగ్గ జిల్లాల్లో జోరు వానలు కురుస్తుండటంతో తుంగ, భద్ర నదుల నుంచి కిందికి వరదనీరు వస్తోంది. ఇలా వస్తున్న నీరు హరిహర వద్ద తుంగభద్రగా మారి విజయనగర జిల్లా వైపునకు ప్రవహిస్తోంది. అయిదు రోజులకిందట తుంగభద్రకు నిత్యం 30వేల క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లో ఉంటే ఇవాళ ఇది 45వేల క్యూసెక్కులకు చేరుకుంది. దీంతో దావణగెరె జిల్లాలో తుంగభద్ర నదీ ఒడ్డు ప్రాంతాలు జలమయం అయ్యాయి.

## నిరుపేద రైతులకు కౌలు రైతు కార్డు శ్రీరామరక్ష
### - మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్‌రెడ్డి

నంబులపూలకుంట, జూలై 16, ప్రభాతవార్త:

మండలంలోని గ్రామాలలో సొంత భూమి లేకుండా భూ యజమానుల నుండి కౌలుకు తీసుకొని పొలంలో సాగు చేస్తారో అటువంటి రైతులు వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులకు సంప్రదించి పంట సాగు దృవీకరణ హక్కు పత్రాలు సిసిఆర్‌సి, కౌలు హక్కు పత్రాలు పొందాలని మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి లోకేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉన్నతాధికారుల సూచనల ప్రకారం నంబులపూలకుంట మండలంలో కౌలు రైతులను గుర్తించి కౌలు కార్డులు ఇప్పించే దిశగా పని చేస్తున్నామని తెలిపారు. కౌలుకు చేసుకునే ప్రతి రైతు కౌలు కార్డులు పొంది వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ప్రతి పథకాన్ని లబ్ది పొందాలని సూచించారు. కౌలు కార్డు కలిగిన రైతుకు 11 నెలల కాల వ్యవధి వరకు కాల పరిమితి సమయంలో కౌలుకు తీసుకొని పంట సాగు చేసుకునే సమయంలో ఏవైనా ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు నేరుగా సహాయం, సబ్సిడిలు కౌలు రైతు లబ్ది పొందుటకు ఆస్కారం ఉంటుందని తెలిపారు. కౌలు కార్డు కొరకు ధరఖాస్తు చేసుకునే రైతులు తప్పనిసరిగా భూ యజమాని నుండి కౌలుకు ఇచ్చినట్లు ఒప్పంద పత్రం ఉండాలన్నారు. అదేవిధంగా భూ యజమాని పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్‌లు తీసుకొని గ్రామ విఆర్‌ఓకు అందజేయాలన్నారు. పంట సాగు హక్కు పత్రం దరఖాస్తుపత్రం పైన భూ యజమాని సంతకం మరియు కౌలుదారుని సంతకం ఉండాలి, అలాగే కౌలుకు చేసుకునే రైతులు తమ ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ పాసుపుస్తకం జిరాక్స్‌లతో పాటు కౌలుకు చేసుకునే రైతు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను కూడా ఇవ్వాలన్నారు. భూ యజమానులు మీ సొంత భూమిని కౌలుకు ఇచ్చినప్పుడు నిరభ్యంతరంగా కైలు రైతులకు కౌలు కార్డులు పొందుటకు సహకరించాలని తెలిపారు. కార్డుకు 11 నెలల వరకు మాత్రమే కాలపరిమితి ఉంటుందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. 11 నెలల కాలపరిమితిలోపు పంట సాగు సమయంలో నష్టం వాటిల్లే వాటికి మాత్రమే కౌలు రైతు లబ్ది పొందగలుతాడని, మీ భూమిపైన ఎటువంటి భూ స్వాధీన హక్కు, ఇతరత్రా అధికారాలు ఉండవని భూ యజమానులు గ్రహించాలన్నారు. కౌలు రైతు కార్డు ఉండటం వల్ల ఎస్‌సి, ఎస్టి, బిసి, ఓసి రైతులు పొలం కౌలుకు తీసుకొని సాగు చేసే సమయంలో వ్యవసాయ శాఖ రాయితీ ద్వారా అమలు చేసే విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ యా ంత్రీకరణ, పనిముట్లను పొంద వచ్చని మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా ప్రకృతి విపత్తులు ఏర్పడినప్పుడు పంట నష్ట పరిహారం, పంటల భీమా, ఇన్సూరెన్స్ పొందుటకు అవకాశం ఉంటుందనీ, అలాగే జెఎల్‌జి రైతు గ్రూప్‌లు ఏర్పాటు చేసుకొని బ్యాంక్‌ల ద్వారా రుణాలు, సునా ్న వడ్డీ రుణాలు పొందుటకు అవకాశం ఉందని తెలిపారు. కావున నంబులపూల కుంట మండలంలోని కౌలుకు చేసుకునే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్‌రెడ్డి సూచించారు.

## బెంగళూరులో బిఎంటిసి ఉద్యోగి ఆఫీసులో ఉరి :

బెంగళూరు, జూలై 16, ప్రభాతవార్త ప్రతినిధి : పనివత్తిడి పై అధికారుల వేధింపుల వలన బెంగళూరులో మంగళవారం బిఎంటిసి సిబ్బంది ఒకరు శాంతినగర్ హెడ్డాపీసులో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు శాంతినగర బస్ డిపో హెడ్డాఫీసులో పనిచేస్తున్న మహేష్ (43) అనే వ్యక్తి ఇవాళ మధ్యాహ్నం పైఅధికారుల వేధింపులకు భయపడి ఆఫీసులోనే ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈసమాచారం తెలుసుకున్న బిఎంటిసి సిబ్బంది వెంటనే పనులు నిలిపివేసి కార్యాలయం ముందు గుమికూడి మేనేజి మెంట్‌కు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. స్థలానికి ఉన్నతాధికారులు హాజరై సిబ్బంది మృతికి సంతాపం తెలిపి పరిహారం అందిస్తామని తెలిపారు.

## కారవార జిల్లా అంకోలా జాతీయ రహదారిపైన కూలిన మట్టిగుట్ట : 9మంది మృతి



అంకోలా తాలూకా శిరూరు వద్ద రోడ్డుపైన కూలిపోయిన మట్టిగుట్ట.

అంకోలా, (కారవార జిల్లా), జూలై16, ప్రభాతవార్త ప్రతినిధి : ఉత్తర కన్నడ జిల్లాలో మంగళవారం ఉదయం నుంచి కురుస్తున్న జోరు వానల వలన అంకోలా కారవార జాతీయరహదారి శిరూరు వద్ద రోడ్డుపక్కనే ఉన్న పెద్ద మట్టిపర్వతం వానలకు కరగిపోయి కిందకు కుంగిపోవటంతో మట్టిపెళ్లల కింద చిక్కుకుని 9మంది దుర్మరణం చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈ ఉదయం శిరూరు వద్ద రోడ్డుదాటుతున్న ఒక కారు అక్కడే ఉన్న మరోహోటల్‌పైన పెద్ద శబ్దంతో మట్టిగుట్ట విరిగి పడిపోవటంతో హోటల్లోని నలుగురు కుటుంబీకులు, కారులోని 5మంది మట్టిపెళ్లల కింద చిక్కుకుని దుర్మరణం చెందారు. హఠాత్తుగా జరిగిన ఈప్రమాదంతో కారవార జాతీయరహదారిపైన ట్రాఫిక్ పూర్తిగా స్తంభించి పోయింది. ఇటుపక్క అంకోలా నుంచి వచ్చే వాహనాలు కూడా నిలిచిపోయాయి. వందలాది టన్నుల మట్టి కుప్పగా జారిపోవటం మరోపక్క పొరుగునే ఉన్న నదిలోనికి మట్టి కురవటంతో ప్రమాదం నష్టం భారీగా ఉంది. మట్టిపెళ్లలు విరిగిన జోరుకు ఒక ఎల్పీజీ ట్యాంకర్ కూడా నదిలోనికి కొట్టుకుపోయింది. ఈ ప్రమాదంలో హోటల్‌లోని నలుగురు కుటుంబీకులు జగన్నాధ, లక్ష్మణ నాయక, శాంతి నాయక, అవంతిలు ఊపిరాడక చనిపోయారు. ఇతర వివరాలు తెలియలేదు. ప్రమాదం సంభవించిన స్థలానికి కారవార జిల్లా కలెక్టర్, ఎస్పీ ఉన్నతాధికారులు హాజరై రెస్క్యూ పనులు పర్యవేక్షిస్తున్నారు. జెసిబిలతో మట్టిని తొలగించే పనులు జోరుగా కొనసాగుతున్నాయి.

## తమిళనాడు మేకెదాటు ప్రాజెక్టుకు అనుమతించాలి : డికె.శివకుమార్



విధానసౌధలో మీడియాతో మాట్లాడిన ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్ః

బెంగళూరు, జూలై 16, ప్రభాతవార్త ప్రతినిధి : తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలకు మేలు చేసే మేకెదాటు ప్రాజెక్టుకు తమిళనాడు అనుమతించి సహకరించాలని కర్ణాటక భారీ నీటిపారుదలశాఖ మంత్రి డికె.శివకుమార్ కోరారు. ఆయన మంగళవారం విధానసౌధలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. తమిళనాడుకు నిత్యం 1 టిఎంసి జలాలు విడుదల చేయాలని కావేరి నీరావరి నియంత్రణ ప్రాధికార చేసిన ఆదేశాలు అమలుచేసే పరిస్థితి లేకపోయినా కూడా దేవుడి దయ వలన కావేరి నదీ పరివాహక ప్రాంతంలో జోరు వానలు కురుస్తుండటంతో హారంగి జలాశయం నుంచి 20వేల క్యూసెక్కుల జలాలను నదికి విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ సీజనులో ఇలాగే వానలు కురిస్తే తమిళనాడు అడిగినంద నీటిని కర్ణాటక ఇచ్చేందుకు ఎలాంటిసమస్యలు ఉండవని చెప్పారు. కబిని హారంగి జలాశయాల నుంచి పెద్ద ఎత్తున వరద నీరు కిందకి విడుదల చేస్తున్నాము. ఇదంతా బిళిగుండ్లు వద్ద రికార్డు కానుందని చెప్పారు. తమిళనాడు సర్కారు కూడా ఇవాళ అక్కడ అఖిల పక్ష సమావేశం నిర్వహిస్తోంది. సదరు సమావేశంలో మేకెదాటు ప్రాజెక్టుకు అనుమతి తీసుకునేందుకు తమిళనాడు సర్కారు తీర్మానం పెట్టాలని మనవి చేశారు. మేకెదాటు ప్రాజెక్టువలన బెంగళూరు నగరానికి తాగునీరు అందుతుంది. బెంగళూరులో పెద్ద సంఖ్యలో తమిళులు, తెలుగు ప్రజలు కేరళవాసులు మరాఠీలు ఉండే చోటుకు మేకెదాటు జలాలను సరఫరా చేసేందుకు తమిళనాడు సర్కారు సహకరించాలని మనవి చేశారు. కావేరి వివాదాన్ని చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు రెండు రాష్ట్రాలు కృషి చేయాలన్నారు.

## బిజెపి అశ్వత్‌నారాయణ లూటీకోర్ల పితామహుడు : డికె.శివకుమార్ ఆరోపణలు



విధానసభలో మంగళవారం మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్.

బెంగళూరు, జూలై16, ప్రభాతవార్త ప్రతినిధి : కర్ణాటక విధానసభలో మంగళవారం పాలకపక్షం ప్రతిపక్ష బిజెపిల మధ్య మాటల యుద్ధం జరిగింది. రామనగర జిల్లాను లూటీ చేసిన మంత్రి డికె.శివకుమార్ చేత రామనగరలో చెత్త ఎత్తివేయించే వరకు విశ్రయించబోనని మాజీ మంత్రి డాక్టర్ అశ్వత్‌నారాయణ చేసిన ఆరోపణల గురించి ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్ ఘాటుగా స్పందించారు. నేను బెంగళూరు కస చెత్తను తొలగించేందుకు వేల కోట్ల రూపాయలను లూటీ చేశానని అశ్వత్ నారాయణ ఆరోపించారు. వాస్తవంగా అశ్వత్ నారాయణ పెద్ద లూటీదారుడు. ఆయన గత బిజెపి సర్కారులో ఉపముఖ్యమంత్రిగాను వైద్యశాఖ మంత్రిగా పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడ్డా రు. ఆయనే లూటీకోరుల పితామహుడు అని ఆరోపించారు. నిండుసభలో పాలకపక్షం నుంచిఇలాంటి ఆరోపణలను ఎదురు చూడని బిజెపి సభ్యులు ఒక్కపెట్టున లేచినిలబడి గత ఏడాది కాలంలో రాష్ట్రంలో జరిగిన పలు అక్రమాల్లో సిఎం పాత్ర ఉందని ఆరోపిస్తూ సిఎం రాజీనామా కోసం డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలను పాలకపక్షం సభ్యులు నిరసించి జోరుగా నినాదాలు ఇచ్చారు. ఇదిలా జరుగుతుంటే ప్రతిపక్ష నాయకుడు ఆర్.అశోక్ వాల్మీకి ఎస్టీ కార్పొరేషన్ నిధుల అక్రమాల గురించి మాట్లాడి సిఎం ఈకేసులో నేరుగా భాగస్తులు అయ్యారని సిఎం వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇంతలో అశ్వత్ నారాయణ జోక్యం చేసుకుని వాల్మీకి కార్పొరేషన్‌లో నిధుల అక్రమాల గురించి చర్చ జరుగుతుంటే సిఎం గైరుహాజరు అయ్యారు. ఆయన రాజీనామా చేయాల్సిందే అని డిమాండ్ చేశారు. ఈవివాదం గురించి పాలకపక్షం ప్రతిపక్షాల సభ్యులు ఒకరిపైన ఒకరు ఆరోపణలు చేసుకోవటంతో స్పీకర్‌సభను వాయిదా వేశారు.

